Eenadu DT 28/01/14

# ఇబ్బందుల్ని అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం

## మెట్రో రైల్ ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి

నారాయణగూడ, న్యూస్‌టుడే: అనేక ఇబ్బందులు బాలారిష్టాలు దాటుకుంటూ రాజకీయపరమైన ఒత్తిళ్లను సైతం అధిగమిస్తూ మెట్రో పనులను చురుగ్గా ముందుకు తీసుకెళ్తున్నామని మెట్రోరైలు ఎండీ ఎన్ వి ఎస్ రెడ్డి అన్నారు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ (ఐఐఐఈ) హైదరాబాద్ చాప్టర్ స్థాపక దినోత్సవాన్ని సోమవారం ఫ్యాప్సీ భవన్‌లో నిర్వహించారు కార్యక్రమానికి హాజరైన ఎన్ వి ఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తాము 80 శాతం పనులు తమ కార్మాగారంలో (ల్యాబ్) చేసుకొని, 20 శాతం మాత్రమే రోడ్లపై చేస్తున్నామని అన్నారు ప్రధానంగా ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు ఉప్పల్ వంటి ప్రాంతంలో మెట్రో ప్రాజెక్టు వచ్చిన తరవాత జరిగిన అభివృద్ధితో స్థానికులు ఊహించని రీతిలో భూముల ధరలు పెరిగాయని చెప్పారు దాంతో తొలి రోజుల్లో మెట్రో ఎందుకు అని ప్రశ్నించినవారే ఇప్పుడు ఎప్పుడు ప్రారంభిస్తారని అడుగుతున్నారని అన్నారు తాము చేపట్టిన మెట్రో నిర్మాణాలు (పిల్లర్లు) వెన్నెల్లో ఆడపిల్ల అంత అందంగా ఉన్నాయని అభివర్ణించారు ప్రతిభావంతులకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలకు కొదవ లేదని ఏ రంగంలో రాణించాలన్నా నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఇంజినీరింగ్ విద్యార్థులకు సూచించారు ఐఐఐఈ హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు జయరామన్, ఎం ఎం కృష్ణ, డా ఎన్ జానకిరామ్ పాల్గొన్నారు



**మాట్లాడుతున్న ఎన్‌వీఎస్ రెడ్డి**